విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 21, ఆగస్టు 2023

మతోన్మాదుల నుంచి దేశాన్ని కాపాడుదాం

సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర-ప్యాపిలి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల నుంచి దేశాన్ని కాపాడుకుందాం, రాష్ట్రాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఈనెల 17 నుండి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల చైతన్య యాత్రను నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 3న డోన్‌నియోజకవర్గంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా డోన్‌లో భారీబహిరంగ ఏర్పాట్లు జరుగుతున్నాయని.సీపీఐ బస్సుయాత్రను జయప్రదం చేయాలని ఆదివారం ప్యాపిలి పట్టణంలో సీపీఐ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్ల అధ్యక్షతన మండల సమితి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు,జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ మండల కార్యదర్శి వెంకటేష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్‌లు వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపడుతున్నప్పటి నుంచి ప్రజాస్వామ్యంను కూనిచేస్తూ దేశంలో దాడులను చేస్తూ కులం,మతం అంటూ వారి స్వార్థ రాజకీయాలను చేస్తూ ప్రజల మధ్యన ఉన్న ఐక్యతను పోగొడుతున్నాయని వారు విమర్శించారు. మణిపూర్ లో జరిగిన సంఘటన బీజేపీ ప్రభుత్వమే పరోక్షకంగా చేయించిందని కావున ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ నరేంద్రమోడీ, అమిత్ షా మణిపూరి సీఎంలు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ గవర్నమెంట్ వ్యవస్థనే రద్దీ చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని కావున ప్రైవేటుపరం ఆపాలని, ఎన్నికల సమయంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిందని అంతేకాకుండా నిరుద్యోగులకు ఉపాధి లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కావున నిరుద్యోగులను ఆదుకోవాలని వారన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడినటువంటి వైసీపీ ప్రభుత్వం పిచ్చి తుగ్లక్ పరిపాలన కొనసాగుతుందని అధికారం రాకముందుకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా,విభజన హామీలను అమలు కావాలంటే వైసీపీ ప్రభుత్వం రావాలని అంటూ అధికారం వచ్చిన అనంతరం తనపై ఉన్నటువంటి కేసులకు లొంగుబడి కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తుందన్నారు. విశాఖఉక్కు కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా చేసి విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ప్రాణ త్యాగం, పోరాటం చేసి సాధించారని కానీ విశాఖ ఉక్కుకి గనులను కేటాయించకుండా నష్టాలలో ఉందని ప్రైవేట్‌పరం చేయటం సిగ్గుచేటన్నారు. ఈ ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకి కమ్యూనిస్టులు నాంది పలుకుతామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేసుకుంటూ సీపీఐ బస్సు యాత్రకు వేలాదులుగా తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, సీపీఐ నాయకులు శివకేశవులు,చంద్రనాయక్,వంశీ,బంగారప్ప, శివప్రసాద్,శ్రీకాంత్, రిక్షా యూనియన్ నాయకలు పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నిర్వహిస్తున్న బస్సుయాత్ర సెప్టెంబర్ 2న నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో బస్సు యాత్ర గోడప్రతిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నిదానంతో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సీపీఐ అగ్రనేతలు నిర్వహిస్తున్న ఈబస్సుయాత్రలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ ప్రజల మధ్య కులాలు,మతాల పేరుతో విభజిస్తూ కార్మిక చట్టాలను తుంగలో తొక్కి విధంగా నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. వాటికి లోను కాకుండా ఐక్యంగా దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీస్ పహారాలో పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.నెలలో ఏదో ఒకమూల నుంచి బటన్ నొక్కి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారన్నారని ఆరోపించారు. ఇలా చేయడంతో ప్రజాధనం వృధా అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కార్యదర్శి కె.వెంకటశివుడు, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు ఎస్.అత్తాఉల్లా, ఏఐటీయూసీ మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు తాజుద్దీన్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి అహ్మద్ హుస్సేన్, మహమూద్ భాషలు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని కాపాడండి - దేశాన్ని రక్షించండి

విశాలాంధ్ర -మహానంది : రాష్ట్రాన్ని కాపాడుతూనే దేశాన్ని రక్షించాలన్న నినాదంతో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయకత్వంలో రాష్ట్రంలోని 26వ జిల్లాలలో బస్సుయాత్రలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీ నంద్యాల పట్టణంలో బస్సుయాత్ర జరగనుంది.రాష్ట్రంలో నెలకొన్న నీటి ప్రాజెక్ట్ సమస్యలపై నంద్యాల లో సదస్సు జరుగుతుందని సెప్టెంబర్ 3న డోన్ పట్టణంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటరాముడు తెలిపారు. కార్యక్రమాన్ని సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని అన్నారు.

టీడీపీతోనే అందరికీ న్యాయం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించగంతో పాటుగా న్యాయం జరగాలంటే తెలుగుదేశంపార్టీ తోనే సాధ్యమని బీసీ ఇందిరమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని అబ్దుల్లాపురం గ్రామంలో మినీ ఎన్నికల మేనిఫెస్టో భాగంగా భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి పథకముల అమలు తదితర అంశాలపై ఇంటింటి ప్రచారం ఆమె నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఆమెకు పార్టీ రాష్ట్రసభ్యులు నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, మండల కో-ఆర్డినేటర్ శివరామిరెడ్డి, రవిప్రకాష్‌రెడ్డి, గ్రామ నాయకులు అశ్వర్థరెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్ ఆచారి తదితరులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆదినారాయణ రెడ్డి, హరి, దుర్గాజన, శేఖర్, రాజేశ్వరి, లక్ష్మీనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల కిట్లపంపిణీ

విశాలాంధ్ర -వెలుగోడు : మండల పరిధిలోని బోయరేవుల, గుంత కందాల, ఆత్మకూరు మండలంలోని నల్లకాలువ, ఎస్ఆర్ పేట, బాపనంతపురం షెడ్యూల్ క్యాస్ట్ వారిలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు రమణయ్య, ఎస్సీ కార్పొ రేషన్ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ చేతుల మీదుగా 39 మంది రైతులకు ఉచిత విత్తనకిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌బికే ఇంచార్జ్ నాగమణి, ప్రకృతి వ్యవసాయ విభాగం ఎస్ఆర్పి నరేంద్రగౌడ్, సుబ్బరాయుడు, శశికళ, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

బస్సుయాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అరాచక పాలన నుంచి దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తలపెట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, మండల సహాయ కార్యదర్శి డి బాలకృష్ణ, జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలంగిరి రాముడు, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, మండల సమితి పేర్కొంది. రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి అనే గోడ పత్రిక విడుదల చేశారు. కార్యక్రమంలో శివనాగయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు కుళ్లాయిస్వామి, పెద్దన్నయ్యలు పాల్గొన్నారు.

తప్పిపోయిన యువకుడు శవమై తేలాడు

విశాలాంధ్ర - వెలుగోడు : మూడు రోజుల క్రితం తప్పి పోయిన యువకుడు ఆదివారం రిజర్వాయర్‌లో శవమై తేలిన సంఘటన వెలుగోడులో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మండల కేంద్రమైన వెలుగోడులోని ఇందిరానగర్‌కు చెందిన శీలం తిమోతి కుమారుడు స్టీఫెన్ (18) మూడు రోజుల క్రితం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. తల్లిదండ్రులు ఎంత వెతికిన దొరకలేదు. వెలుగోడు ఎన్టీయార్ జలాశయంలో గుర్తు తెలియని శవం ఉందని పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు శవాన్ని వెలికి తీసి స్టీఫెన్ యువకుడుగా గుర్తించారు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రైటర్ మాధవ రావు తెలిపారు.

హక్కుల సాధనకై అంబేద్కర్ పల్లెబాట

విశాలాంధ్ర-డోన్ : రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై అంబేద్కర్ పల్లెబాటను విజయవంతం చేయాలని దళిత హక్కుల పోరాటసమితి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి విలువ లేకుండా పోయిందన్నారు.సోమవారం నుండి పల్లెబాట మండల పరిధిలోని ఉడుములపాడు నుంచి ప్రారంభమవుతుందన్నారు. దళితులందరూ ఏకమైతరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి డోన్ మండల కార్యదర్శి ఎం మధు, మండల సహాయ కార్యదర్శి కనపకుంట,గణమదిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చవితి వేడుకలు

ఉయ్యాలవాడలో నాగులకు పూజలు చేస్తున్న భక్తురాలు

విశాలాంధ్ర - నెట్ వర్క్ : నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆదివారం భక్తులు వేకువజామునే తలంటు స్నాన మాచరించి సాంప్రదాయ దస్తులు ధరించి సమీపంలోపి పుట్టలు, శివాలయాల ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిశాయి. ముందుగా దీపాలు వెలిగించి, నైవేద్యం సమర్పించి, నాగదేవతకు పాలుపోసి కుటుంబసభ్యులందరిపై మీదీవెనలు ఉండాలని కోరుకుంటూ మొక్కుబడులు తీర్చుకున్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల: సెప్టెంబర్ 1న జిల్లాలోకి ప్రవేశించే సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బ రాయుడు కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల మండల నాయకుల సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్, రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ జి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి అంటూ విశాఖపట్నం నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు యాత్ర సెప్టెంబర్ 1న జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా జిల్లాలోని సంఘ నాయకులు మండల సమావేశాలు నిర్వహించి వ్యవసాయ కార్మికులు, కూలీలు ప్రజలను పెద్దఎత్తున పాల్గొని బస్సు యాత్ర జయప్రదం చేసేలా చూడాలన్నారు. అనంతరం నంద్యాల మండలం వ్యవసాయ కార్మిక సంఘం నూతన 11 కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నంద్యాల మండల అధ్యక్షులుగా మద్దిలేటి, కార్యదర్శిగా మహబూబ్‌బాషా, సభ్యులు మహేష్, సుబ్బరాయుడు, సుంకన్న, రమణ, మోహన్, రాజు, ఈశ్వరయ్య, ముని, కాశీం, ఎన్నుకోవడం జరిగింది.

బేతంచర్లలో ప్రతి రైలు ఆపాల్సిందే : సీపీఐ

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : పట్టణం మీదుగా వచ్చి,పోయే అన్ని రైళ్లను పాత సమయాలకే ఆపాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సత్రం నుండి పాతబస్టాండ్ మీదుగా రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం రైల్వే సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమం పట్టణ కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రాక ముందు బ్రిటిష్వారు రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు ఈ ప్రాంతంలో ప్రయాణకులు,వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, దినసరి వేతనకూలీలు, విద్యార్థులకు అందరూ ప్రయాణాలు చేసేందుకు అన్ని రకాలుగా ఉపయోగంగా ఉండేదని తెలిపారు. కరోనా కారణంగా అన్ని రైళ్ళను రద్దుచేశారు. రెండేళ్ళ గడుస్తున్నా కేవలం ఒకటి,రెండు రైలు మాత్రమే పునరుద్ధరించి మిగతా అన్ని ఎక్స్‌ప్రెస్ రైళు బేతంచెర్ల మీదుగా తిరుగుతున్నప్పటికీ కనీసం నిమిషం ఆపకుండా అందరిని ఇబ్బందులకు గురి చేయడం ఏంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఢిల్లీలో 15 రోజులు రాష్ట్రంలో 15 రోజులు ఉన్నప్పటికీ సొంత మండలంలో రైలును ఆపలేకపోవడం ఏంటని సూటిగా ప్రశ్నించారు. పార్లమెంట్ సభ్యుడికి ఆయన నకిలీ విత్తనాల వ్యాపారం మీద ఉన్న దృష్టి కనీసం పార్లమెంటులోని సమస్యలపై మాట్లాడ కుండా, ధనార్జన ధ్యేయంగా పాలకులు వ్యాపారులై ప్రజలను బిక్షగాళ్ళుగా మార్చి ప్రజలకు అన్ని సౌకర్యాలను దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు నుండి బేతంచర్లకు వచ్చే ప్రయాణికులు బేతంచర్ల కు రావాలంటే అర్ధరాత్రి 2 గంటల సమయంలో నంద్యాల లేదా డోన్‌లలో దిగి ఉదయం వరకు బస్సు లేదా ఆటో రైలు సౌకర్యం లేక ఒకవైపు రాత్రిలో దొంగల బెడద మరోవైపు ప్రయాణికుల అనారోగ్య కారణాలు మహిళలు వృద్ధులు గర్భిణీ స్త్రీల ప్రయాణం కంటే చావు నయమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రైల్వే అధికారులు,ప్రజా ప్రతి నిధులు తక్షణమే స్పందించి బేతంచెర్ల మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే వీలుగా ప్రతి రైలు పాత సమయాలకే ఆపాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సీపీఐ జిల్లా నాయకత్వంతో కలిసి పెద్ద ఎత్తున నిరసన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి దస్తగిరి, తిరుమలేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సూర్యచంద్రుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్,నాయకులు సోమన్న, బాలస్వామి, కాశీమ్, లక్ష్మన్న, మారుతి, పుల్లారెడ్డి, దిలీప్, మధు, ప్రదీప్, మందకృష్ణ , ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య కాళాశాల ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులకు అవసరైన ఏర్పాటు సిద్ధం చేయండి
- జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర -నంద్యాల : నంద్యాల పట్టణంలో నూతనంగా నిర్మితమైన మెడికల్ కాలేజీలో విద్యనభ్యసించే మొదటిసంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోర్స్‌కు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ ఎపీఎంఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత కాంట్రాక్టర్ లను ఆదేశించారు.ఆదివారంసాయంత్రం కలెక్టరేట్లో నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ భవనాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నూతనంగా నిర్మితమైన వైద్య కళాశాలలో సెప్టెంబర్ 1 నుండి మొదటి సంవత్సరం విద్యనభ్యసించే ఎంబిబిఎస్ విద్యార్థులకు అనాటమీ, బయోకెమిస్ట్రీ, ఫిజియాలజీ ల్యాబ్‌ల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిసౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఏపీఎంఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మొదటి ఏడా ది ఎంబిబిఎస్ విద్యార్థుల అడ్మిషన్స్ పూర్తయ్యాయని సెప్టెంబర్ 1 నుండి క్లాసులు ప్రారంభం కానున్న నేపథ్యంలో మెడికల్ కళాశాలలో అరకొరగా మిగిలి ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరులోగా పూర్తిచేసి అందు బాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ల్యాబ్ లను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.

ఛలో విజయవాడ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఛలో విజయవాడ జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు ఆదివారం పిలుపు నిచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు కాంట్రాక్టర్ల కింద పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నారని, సీఎం జగన్ పాదయాత్రలో వాళ్లకు హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. మాట తప్పను మడమతిప్పను అని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేడు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనందున ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని నంద్యాల ఏఐటీయూసీ కార్యదర్శి డి.శ్రీనువాసులు హెచ్చరించారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని, కార్మికుల వేతనాలు పెంచెలా చేయాలని స్థానిక సాయిబాబానగర్ లోని సీపీఐ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రతాప్, వెంకటేశ్వర్లు, నాగరాజు వెంకటేశ్వర్లు, పెద్దఈశ్వరమ్మ చిన్న ఈశ్వరమ్మ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాను మాటలు మనిషిని కాదు.. చేతల మనిషిని

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గ అభివృద్ధి కేవలం తమ కుటుంబం తోనే సాధ్యమని .. తాను మాటల మనిషిని కాదని చేతల మనిషని మరొకసారి తాను నిరూపించారని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద విజయోత్సవ వేడుకలు జరిగాయి. గెలుపొందిన అభ్యర్థులు, వైసీపీ అభిమానుల మధ్య కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఎమ్మెల్యే గంగులకు కోట కందుకూరు లోసర్పంచ్‌గా గెలిచిన లక్ష్మీదేవి,నియోజకవర్గంలో గెలిచిన వార్డు మెంబర్లు అందరూ ఎమ్మెల్యే గృహానికి చేరుకొని పెద్దఎత్తున పూలమాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో కోటకందుకూరులో తమ కుటుంబంపై నమ్మకంతో మీతోనే ఉన్నాం అంటూ సర్పంచ్‌గా వైసీపీ బలపరచిన అభ్యర్థిని గెలిపించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో వైకాపా విజయం ప్రజా విజయమన్నారు. ప్రతిపక్షాలు మాట్లాడుతున్న అవాస్తవాలన్నీ తానే కాదు.. ప్రజలు కూడా విన్నారని దానికి బదులు కోట కందుకూరు విజయమే సమాధానమన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధి కేవలం తమ కుటుంబంతోనే సాధ్యమని, తాను ప్రజలకు మాత్రమే జవాబుదారి నని ప్రతిపక్షాలు మైక్ ముందరపెడితే పూనకం వచ్చినట్టు మాట్లాడడం సరికాదని, మీరెంటే ఏంటో ఓటుతో ప్రజలు మరొక్కసారి బుద్ధి చెప్పారన్నారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో సర్పంచ్ కాదు కదా , ఒక్క వార్డు మెంబర్ ను కూడా గెలిపించుకోలేని మీరు నా గురించి మాట్లాడడం మీ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. కోటకందుకూరు అభివృద్ధి గురించి నేను ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడానికి కేవలం రెండే రెండు నెలలు చాలని చెప్పడం కాదు...చేసి చూపిస్తానని ఆయన వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, కోట కందుకూరు సర్పంచ్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఆకర్షిస్తున్న పథకాలు

విశాలాంధ్ర -వెలుగోడు : శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన వెలుగోడులో ఆసరావీధిలో మహా శక్తి కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ప్రజా చైతన్య యాత్ర చేపట్టి, తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు గ్యారెంటీ, టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ మినీ మ్యానిఫెస్టోలోని పథకాలు మహిళలను విశేషంగా ఆకర్షిస్తున్నాయని ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు వివరించారు. ప్రచార కార్యదర్శి,మహానంది గంగాదేవి వెంకట లక్ష్మమ్మ, నూర్జహా, నాగలక్ష్మమ్మ, సరోజమ్మ, మండల అధ్యక్షులు, అన్నారపు శేషా రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌కలాం, పట్టణ అధ్యక్షులు ఖలీలుల్లాఖాన్, మోమిన్ రసూల్, యతీష్, భూపాల్‌చౌదరి, రామా నా యుడు, నాగశేఖర్, రవి, రాజా చారి,తదితరులు పాల్గొన్నారు.

చీరలే పంటలకు శ్రీరామ రక్ష

విశాలాంధ్ర -చాగలమర్రి : పందుల బెడద నుంచి పంటలను కాపాడుకోవడానికి రైతులు సరికొత్త ప్రయోగాలు చేస్తున్నారు. పంటల చుట్టూ చీరలను కట్టడం, గట్టు దగ్గర సీసాలు ఏర్పాటు వంటివి చేసుకుంటున్నారు. ఇప్పటికీ అడవి పందులు పంటను నాశనం చేసి లక్షలాది విలువ చేసే పంట ఉత్పత్తులు నష్టం కలిగించడంతో రైతులు తమకు తోచిన ఆలోచన అములులో పెడుతున్నాడు. చీర రూ.25 ప్రకారం 400 చీరలను కొనుగోలు చేసి పంట పొలాల చుట్టూ ఏర్పాటు చేసుకున్నామని కౌలు రైతులు ఓబులేసు, చాంద్బాషా, రామకృష్ణ తెలిపారు. మరి కొందరు రైతులు గట్ల దగ్గర సీసాలను కర్రలకు కట్టి ఉంచారు. గాలి వచ్చిన సమయంలో సీసాలు తగులుకొని ఆ శబ్దానికి వన్యప్రాణులు పొలాల వైపు రాకుండా ఉంటాయని మరికొందరు రైతులు పేర్కొంటున్నారు.

అల్లూరికి నివాళులు

విశాలాంధ్ర- బనగానపల్లె : భారత కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన బస్సు యాత్ర సందర్భంగా మన్యం జిల్లాలో అల్లూరి సీతారామరాజు సమాధి వద్ద నంద్యాల జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షుడు శివయ్య నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు భారత దేశ స్వతంత్ర కోసం ఆయన చేసిన పోరాటానికి సెల్యూ ట్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన బస్సుజాత జయప్రదం చేయాలి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు శ్రామికులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రపంచ దోమల దినోత్సవం

విశాలాంధ్ర - బనగానపల్లె : టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాలయం -5 బనగానపల్లి రవ్వలకొండలో మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ నందు ప్రపంచ దోమల దినోత్సవం ర్యాలీ మరియు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు,ఎం పీహెచ్ఈఓ ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన దోమల నుండి మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి జ్వరాల నుండి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి పరిసర ప్రాంతాల్లో మురుగు నీరునిల్వ లేకుండా, దోమతెరలు వాడి దోమల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని గచ్చులు, టైర్లు, కూలర్లు వారం రోజుల కంటే నీరు నిలవ కుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. పల్లె సబ్ యూనిట్ ఆఫీసర్ ఎం కనక రత్నాచారి, ఏఎన్ఎం గ్రేసమ్మ మోడల్ స్కూల్ వార్డెన్ పార్వతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్‌ఓసీ నెం:315/2015/జి

పురపాలక సంఘము, నంద్యాల
తేది.18.08.2023

పత్రిక ప్రకటన

నంద్యాల పురపాలక సంఘమునకు సంబంధించి ఈ దిగువ తెలిపిన షాపింగ్ కాంప్లెక్స్‌లలోని ఖాళీగా ఉన్న షాపు రూములనయ తేది: 28-08-2023 29 మరియు 08-2023 ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయం నందు జరుపబడునని తెలియజేయడమైనది. మరియు కమిషనరు గారు లేదా వారి అనుమతి పొందిన అధికారిచే బహిరంగ వేలము పాట నిర్వహించబడునని కూడా తెలియజేయమైనది.

వ సం	షాపింగ్ కాంప్లెక్స్ పేరు	షాపు రూము నెం
1	N.T.R కాంప్లెక్స్	1,8,14,20,21,26,29,32,36,44,47,48,49
2	పాత మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్	5,11,17,1 N,6N -7N, 8N-9N
3	నాగులకుంట, సాయిబాబ టెంపుల్ దగ్గర	1,5,6
4.	మునిపల్ హైస్కూలు దగ్గర	8, 11-12(Unstair)
5	ఆర్.ఎఫ్.రోడ్డు	3
6	న్యూ నాగులకుంట రోడ్ నెం.2	2
7	సత్రంబడి	1
8	డైలి వెజిటబుల్ మార్కెట్	13
9	ఆర్.టీ.సీ బస్టాండ్	3,4,6-7,8-9-10
10.	గర్ల్స్ హైస్కూల్ ప్రక్కన	3,8,9,10,11

సదరు బహిరంగ వేలమునందు పాల్గొనదలచిన వారు ఇతర వివరముల కొరకు మునిసిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగము నందని ఎ1 గుమాస్తను పనివేలలో సంప్రదించగరు. మరియు పాటలో పాల్గొనదలచివారు పాటకు 3 రోజుల ముందుగా సాల్వెన్సీని కార్యాలయములోని ఎ1 గుమాస్తకు అందజేయవలసినదిగా తెలియజేయడమైనది.

కమీషనరు, నంద్యాల పురపాలక సంఘము

కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: శ్రమ దోపిడి అభద్రత భావంతో నెట్టేసేలా ఉన్నా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశాన్ని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్,తిమ్మ గురుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు లక్షల పైగా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు,కార్మికులు 25 సంవత్సరాలగా వివిధ శాఖల లో పని చేస్తున్నారని, వైసిపి ప్రభుత్వం రాబోయే ఎన్నికల కోసం పదివేల మందిని రెగ్యులరైజ్ చేస్తామని గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందని వారు తెలిపారు. శాశ్వత పనుల్లో విధులు నిర్వహించే వారందరినీ పర్మినెంట్ చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యజమానుల పక్షాన కొమ్ముకాస్తూ పర్మినెంట్ చేసే విధానాన్ని పక్కన పెట్టేసిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కార్మికులు వీఆర్ఏలను పర్మినెంట్ చేసిందని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లోనూ కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు తెలిపారు. ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని రాష్ట్రంలో 50 లక్షల మంది కార్మికులు వర్తించే 70 షెడ్యూల్ పరిశ్రమ లకు సంబంధించిన కనీస వేతనాల బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. వేతనాల బోర్డు కమిషన్ చైర్మన్ లను నామమాత్రంగా నిర్మించారు తప్ప ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదని దీనిబట్టి ప్రభుత్వాలకు కార్మికుల సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని వారు తెలిపారు. కాబట్టి తక్షణమే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయకపోతే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో యాక్టివ్ సి తాలూకా సహాయ కార్యదర్శి ముక్తర్,అమృత రాజ్ నాయకులు,శేఖర్,వలి, మధు,రోషన్,కాజా నరసింహులు, హనుమంతు,లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రాన్ని రక్షించండి..దేశాన్ని కాపాడండి

సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వల హయాంలో దౌర్జన్యాలు,అక్రమాలు, దందాలు రోజురోజుకు పేచ్చు మీరు పోతున్నాయని రాష్ట్రాన్ని రక్షించి,దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజల అందరిపై ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.గిడ్డయ్య అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పట్టణ, మండల జనరల్ బాడీ సమావేశం సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గిడ్డయ్య సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి గత నాలుగు సంవత్సరాలుగా వైసీపీ నాయకుల నియంత వైఖరితో పాలన సాగుతుందని వ్యాఖ్యానించారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీస్ పహారా మధ్య ఇంటికే పరిమితమై పాలన సాగిస్తున్న అపకీర్తి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఆటకెక్కిందని, పారిశ్రామిక,వ్యవసాయ, నీటిపారుదల రంగాలు నిర్వీర్యమయ్యాయని,దాదాపు రూ.,10వేల కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అమరావతి రాజధానిని ధ్వంసం చేయాలని కుట్రపూరితమైన పాలన సాగిస్తుందని వ్యాఖ్యానించారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చింది గోరంత దోచుకున్నది కొండంత అని దుయ్యబడ్డారు.గత నాలుగేళ్లలో 8 దఫాలుగా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 50 వేల కోట్ల బారాన్ని మోపిందని తెలియజేశారు. 2014 ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు,వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయకపోగా రైతుల, కార్మికులు,మహిళలు,విద్యార్థి, యువజన హక్కులను కాలరాశి పాలన సాగిస్తుందని మోడీ ప్రభుత్వ వైఖరిపై ఘాటుగా మండిపడ్డారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి, బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

బస్సు ప్రచార జాత కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం....సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 17నుండి సెప్టెంబర్ 8వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో బస్సు ప్రచార యాత్ర చేపట్టేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని,సెప్టెంబర్ ఒకటి నుంచి కర్నూలు, కోడుమూరు,పత్తికొండ, ఆలూరు నియోజకవర్గంలలో యాత్ర జరుగుతుందని, ఆలూరు పట్టణంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు సానుభూతిపరులు కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కే.అజయ్ బాబు,సిపిఐ పట్టణ, మండల కార్యదర్శిలు సుదర్శన్,కలుబావి రాజు మాట్లాడారు.పెట్రోల్,డీజిల్, వంటగ్యాస్, నిత్యవసర ధరలపై అధిక ధరలు విధించడంతో పేద ప్రజలు కొనలేక,తినలేక బ్రతుకు బండి భారమైందని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ వదులుతామని ఇచ్చిన హామీని వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కి నిరుద్యోగాన్ని పెంచుతున్నారని విమర్శించారు. జగనన్న ఇల్లు నిర్మాణాలు నేటి వరకు పునాదుల వరకు కూడా నోచుకోలేదని వాపోయారు. వైసిపి నాయకులు,కార్యకర్తలు దోచుకునేందుకే నెరవేర్చలేని కొన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఏ ఒక్క లబ్ధిదారునికి సక్రమంగా అందిన చరిత్ర లేదన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలను లక్ష్యంతో గత ప్రభుత్వం టిట్కో ఇండ్ల నిర్మాణాన్ని చేపడితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లబ్ధిదారులకు అందించడంలో విఫలం చెందిందన్నారు. ప్రజా సమస్యలపై చేపట్టే జంతిక ఉద్యమాలపై పోలీసులను ఉపయోగించి ఉక్కు పాదం మోపడం ప్రతిపక్ష నేతలను అక్రమ కేసులు విధించి నిర్బంధించడం ప్రజాస్వామ్యానికే చేటు అన్నారు.విలువైన భూములను కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేందుకే మోదీ, జగన్ పూనుకున్నారని ఘాటుగా విమర్శించారు. సమావేశంలో ఒ.బి.నాగరాజు, వెంకన్న,వైటి.భీమేష్,షేక్షావలి, యువజన నాయకులు గిరి మల్లప్ప,విజయ్, కుమారస్వామి,లక్ష్మీనారాయణ,బసాపురం గోపాల్,వలి, ఈరన్న,చందు,నాగరాజు, ప్రకాష్,సబీర్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిస్టు పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం నందు ప్రధానమంత్రి భారతీయ జనసాధి కేంద్ర ఫేర్ అండ్ బిల్లింగ్ (జనరిక్ మెడిసిన్) మంజూరు అయినట్లు సొసైటీ కార్యదర్శి మురళీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ పని చేయుటకు బి - ఫార్మసి చేసిన (పురుషులు/స్త్రీలు) అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల నిరుద్యోగులు పూర్తి వివరాల కోసం సొసైటీ కార్యదర్శి 9704576652, 7013826984 నంబర్లను సంప్రదించాలని ఆయన వెల్లడించారు.

ఇన్ఫోటెక్ లో ఎథికల్ హ్యాకింగ్ వర్క్ షాప్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక ఇన్ఫోటెక్ కంప్యూటర్స్ భాగ్యనగర్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్లో ఆదివారం ఇన్ఫోటెక్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ కుమార్ సింగులూరి నేతృత్వంలో నేషనల్ లెవల్ ఎథికల్ హ్యాకింగ్ వర్కషాప్ జరిగినది.ఆయన సైబర్ క్రైమ్స్ జరుగు విధానము, వాటిని అరికట్టు పద్ధతుల గురించి ప్రయోగాత్మకంగా యువతకు,మహిళలకు వివరించారు. క్రైమ్స్ జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విపులంగా వివరించారు.సాఫ్టవేర్ కంపెనీలకు చెందిన రాజశేఖర్ వర్మ, సుమ సింగలూరి, దీప మేకల తదితరులు అనుభవపూర్వకంగా వివరించారు. విధ్యార్థులు, పుర ప్రజలు వారి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

కంప చెట్లతో మూసుకుపోయిన రోడ్డును పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర -మద్దికేర : మండల కేంద్రమైన మద్దికేర పరిధిలోని పెరవలి గ్రామంలో రోడ్డుకి అడ్డంగా కళ్ళకంప చెట్లు పెరగడంతో వాహనాలకు రాకుపోకులకు ఇబ్బందికరంగా మారింది ఇంతకుముందు అదే రోడ్డుకి రోడ్ యాక్సిడెంట్లు జరిగాయి రోడ్డుకి ఇరువైపు లో ఉన్న కంప చెట్లు నుంచి పోయే వాహనాలకు ఇబ్బందిగా మారుతుంది ఇప్పుడు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు రోజు పోతూ వస్తూ ఉన్నా కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు పొద్దున లేవగానే పొలాలకు వెళ్లేటప్పుడు అటువైపు ఇటువైపు వచ్చే వాహనాలు వస్తున్నాయా లేదా అనేది కూడా అర్థం కావట్లేదు ఈ చెట్ల వల్ల ప్రజలకి చాలా ఇబ్బందిగా మారింది ఇప్పటికైనా అధికారులు గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోని వీలైనంత త్వరగా చెట్లను తొలగించాలని ప్రజలు కోరారు.

విద్యాభివృద్ధికి సొంత భూమిని ఇచ్చిన రైతన్నలు..

విశాలాంధ్ర- హొలగుంద : మండలంలోని హెబ్బటం లో పిరమిడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నిర్వహణకు గ్రామ పెద్దలు హెచ్ కె.హనుమంత్ రెడ్డి ముత్యాల రెడ్డి రాఘవేంద్ర రెడ్డి ,వారి సోదరులు సహాయ సహకారంతో మూడున్నర ఎకరా

భూమి ఇచ్చి విద్యాభివృద్ధికి సహకరించడం పట్ల ప్రజలు పెద్ద రైతన్నలను అభినందించారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులకు విద్య అందకపోవ దంతో చలించిపోయిన పెద్ద రైతన్నలు సొంత భూమిని ఎలాంటి షరతు లేకుండా పిరమిడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నడపడానికి పూనుకున్నారు పెద్ద రైతన్నలు పాఠశాల నడపడానికి సహకరించడం వల్ల 2009 నుండి ఇప్పటివరకు పాఠశాలను నడుపుతున్నామని పిరమిడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కే పాండు తెలిపారు. ఎల్కేజీ తో పాటు ఒకటో తరగతి నుండి ఎల్కేజీ నుండి 20 మంది విద్యార్థులతో పాఠశాలను ప్రారంభించామని ఇప్పుడు 311మంది విద్యార్థులు విద్యాబోధన కొనసాగిస్తున్నారని అలాగే 14 మంది సిబ్బంది పాఠశాలలో పనిచేస్తున్నారని పాఠశాల కరస్పాండెంట్ కేపాండు పేర్కొన్నారు పాఠశాల ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు కొనసాగుతుందని హెబ్బటంతో పాటు లింగదహళ్లి వందవాగాలి గజ్జెహళ్లి తో పాటు తదితర ప్రాంతాల నుండి విద్యార్థులు రోజు వాహనాల ద్వారా కొనసాగిస్తూ విద్యను నేర్చుకుంటున్నారని అన్నారు. పాఠశాల నడపడానికి ఎలాంటి షరతు లేకుండా బాడుగ వసూలు చేయకుండా సహకరించిన భూ యజమానులు పెద్ద రైతులకు ఏమీ ఇచ్చిరుణం తీర్చుకోవాలన్న చాలదని కే పాండు స్పష్టం చేశారు. భూమిని ఇచ్చి విద్యార్థులకు విద్యాభివృద్ధి తో పాటు ఎందరో సిబ్బందికి ఉపాధి కల్పించిన రైతన్నలకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల భవిష్యత్తులో నడపడానికి జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని ఉచితంగా స్థలం భవనాల సదుపాయం బ్యాంకు రుణాలు ఇస్తే పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఎంతో అనుకూలమవుతుందని పాఠశాల కరస్పాండెంట్ కే పాండు హెడ్మాస్టర్ వెంకటలక్ష్మి విజ్ఞప్తి చేశారు రియల్ ఎస్టేట్ వ్యాపారం వేగంగా జరగడంతో భూములు ధరలు ఆకాశాన్ని ఉంటాయి ఊరి ముందునే ఎంతో విలువైన భూమిని పాఠశాలకు ఇచ్చిన భూ రైతులను ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు మండలంలోని బడా రైతులు వీరిని ఆదర్శంగా తీసుకొని పాఠశాలలకు భూములిచ్చితే విద్యార్థులతో పాటు గ్రామ అభివృద్ధికి అంకితం అవడమే కాక విద్యార్థులకు వైద్య ఉపాధి ఉద్యోగం లభించడానికి ఎంతో సులభం అవుతుందని ప్రజలు పేర్కొన్నారు

సీపీఐ బస్సు యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆస్పరి : రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపట్టిన సిపిఐ బస్సు యాత్రను జిల్లాలో విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోనే కైరిప్పల గ్రామం స్వర్గీయ కామ్రేడ్ బండమీద వెంకటేశ్వర్లు భవనంలో ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర విభజన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని, రాష్ట్రంలో ఒకే ఒక్క భారీ పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ ని ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో ప్రాజెక్టును పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. నిత్యవసర ధరలు సామాన్య మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో లేవని అన్నారు. ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు విడుదల చేస్తామని నరేంద్ర మోడీ యువతకు హామీ ఇచ్చి మోసం చేశారని, ప్రతి ఏటా డీఎస్సీ ని విడుదల చేసి ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్ర సెప్టెంబర్ రెండవ తేదీ ఆలూరు కు వస్తుందని, ఈ బస్సు యాత్రకు యువత, విద్యార్థులు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా స్వాగతం పలకాలని, ఆలూరు పట్టణంలో వేదవతి ప్రాజెక్టు నిర్మాణం కోసం జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న, మండల నాయకులు రంగప్ప, దస్తగిరి, ఇస్మాయిల్, హరికృష్ణ, లేపాక్షి రెడ్డి, మోహన్, రామాంజిని, ధనంజయ, దస్తగిరి, బడే సాబ్, నవీన్, ధోని, రంగస్వామి, వివిధ గ్రామాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

23న చలో విజయవాడ

విద్యా,ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కరించాలని కోరుతూ 23న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎస్. గోకారి సెక్రటరీ జనరల్ గట్టు తిమ్మప్ప లు పిలుపునిచ్చారు. ఆదివారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్యాశాఖ గత జూన్, జూలై మాసాలలో ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా హడావుడిగా, గందరగోళంగా రాష్ట్ర వ్యాప్తంగా 7000 పాఠశాలల ఉపాధ్యాయులు, 900 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 679 మండల విద్యాశాఖ అధికారి2 పోస్టులను మంజూరు చేసిందన్నారు. ఇప్పటికీ మూడు నెలలు గడిచినప్పటికీ బదిలీ ,పదోన్నతి, హేతుబద్ధీకరణ ద్వారా వెళ్లినటువంటి ఉపాధ్యాయులకు క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ కాలేదనీ 3 నెలలుగా జీతాలు మంజూరు చేయలేదన్నారు. హేతుబద్ధీకరణ జరిగిన మూడు నెలకే , ఒక్క నెల జీతం కూడా తీసుకోకుండానే తిరిగి పని సర్దుబాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పని సర్దుబాటును వెంటనే నిలిపివేసి,ఆ ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. ప్రాథమిక విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసే జీవో నెంబర్ 117 ను వెంటనే రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న జడ్పిపిఎఫ్, ఎపిజిఎల్ఐ ఫైనల్ పేమెంట్లు, రుణాలు వెంటనే మంజూరు చేయాలన్నారు.గత సంవత్సరంన్నర నుంచి

పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్లను మంజూరు చేయాలని, మున్సిపల్,ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని, కస్తూర్బా ఉపాధ్యాయులకు యం.టి.యస్ ను మంజూరు చేయాలని,నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలకు అనుగుణంగా ఉద్యోగులకు 50% మధ్యంతర భృతిని ప్రకటించాలని, బోధ నేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినాయింపు ఇవ్వాలన్నారు.రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం ఆధ్వర్యంలో ఆగస్టు 23న విజయవాడలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట 12 గంటల నిరసన కార్యక్రమానికి పిలుపు నిచ్చారని, జిల్లా ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

సీపీఐ బస్సు యాత్ర విజయవంతంకై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - కోడుమూరు : సిపిఐ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన సిపిఐ ప్రచార జాత-బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యులు కృష్ణ,మండల కార్యదర్శి రాజులు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని అన్ని ప్రధాన వీధుల్లో కార్యకర్తలతో కలిసి బస్సు యాత్ర జయప్రదం చేయాలని ప్రజలను కోరారు.అన్ని వర్గాల ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కోట్ల సర్కిల్ వద్దనుంచి పాతబస్టాండ్, అంపయ్య సర్కిల్ మీదుగా రోడ్డుకిరువైపులా ఉన్న వ్యాపార సంస్థల యజమానులకు, ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారికి,బస్సుల్లో వెళుతున్న ప్రయాణికుల తోపాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు బస్సు యాత్ర కరపత్రాలను పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17 నుంచి విశాఖపట్నం లో ప్రారంభమైన సిపిఐ బస్సు యాత్ర వచ్చే నెల 8వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటిస్తూ ఆయా ప్రాంతాల్లో సమస్యలను తెలుసుకుంటూ 8వ తేదీ తిరుపతి చేరుకుంటుందన్నారు. అక్కడ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు, రైతులు,కార్మికులు,వ్యవసాయకూలీలు తదితర నిరుపేదలందరిని విస్మరించాయని తెలిపారు.గత నాలుగేళ్ళుగా నిత్యవసర ధరలు విపరీతంగా పెంచి పేదల అందరిపై పెనుబారం మోపుతున్నారన్నారు. దేశంలో మతోన్మాదం, రాష్ట్రంలో అవినీతి పెట్రేగిపోయాయని, అందుకే రాష్ట్ర భవిష్యత్తుపై సిపిఐ పార్టీ నిర్ణయంతో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నేతృత్వంలో రాష్ట్ర నాయకత్వం 40మంది సభ్యులతో కలిసి అన్ని జిల్లాల్లో పర్యటించి ఆయా ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకుంటారని వివరించారు.వచ్చేనెల 2వ తేదీన బస్సు యాత్ర కోడుమూరు చేరుకుంటుందని,కావున ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు,రైతులు వ్యవసాయకూలీలు, ప్రజలందరూ బస్సు యాత్రకు మద్దతు పలుకుతూ పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు బజారి,ఆదెన్న చిన్న రాముడు,మణి పాల్గొన్నారు.

రాజకీయాల్లో ఎల్ నగరం అంటే కేరాఫ్ సమీర్ రెడ్డి

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : మండల పరిధిలోని గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ ఎలక్షన్స్ లో లక్ష్మీనగరంలో రెండో వార్డ్ లో మాజీ జెడ్పిటిసి,మండల సచివాలయా గృహసారదుల కన్వీనర్ శ్రీ దేశాయ్ సమీర్ కుమార్ రెడ్డి, అనుచరుడైన వైసీపీ అభ్యర్థి నక్క లోకేష్ ను లక్ష్మీ నగరం గ్రామ ప్రజలు భారీ 108 ఓట్ల మెజారిటీతో గెలిపించినారు. మండలంలో గత 25 సంవత్సరాల నుండి పార్టీకి సంబంధం లేకుండా లక్ష్మి నగరం అంటేనే మాజీ కేరాఫ్ జెడ్పిటిసి,మండల సచివాలయా గృహసారదుల కన్వీనర్ శ్రీ దేశాయ్ సమీర్ కుమార్ రెడ్డి అని స్థానిక వార్డు మెంబర్ ఎలక్షన్లో కూడా నిరూపించారు.ఈ సందర్భం గా వారు స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటా అని తెలిపారు. మండలంలో మరొకచోటఅత్యంత స్వల్ప ఓట్ల తో ప్రతి పక్ష పార్టీ గెలిచింది అని రాబోయే 2024 సాధారణ ఎన్నిక్కల్లో మన ప్రియతమ పత్తికొండ శాసన సభ్యురాలు శ్రీమతి కంగాటి శ్రీదేవి ఓటర్లు అఖండ మెజారిటీ తో గెలిపిస్తారని మరియు మన ప్రియతమా ముఖ్యమంత్రి శ్రీవై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మరోసారి గెలిచి రాష్ట్రానికి రెండవ సారి ముఖ్యమంత్రి అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహాసభ్యుడు బి. వెంకటేశ్వర రెడ్డి, అల్లుగుండు శ్రీ రామ్ రెడ్డి, బింగిదొడ్డి జగన్ మోహన్ రెడ్డి, నర్సాపురంకృష్ణా రెడ్డి, బింగు దొడ్డి జగన్మోహన్ రెడ్డి,సూదెపల్లె శరబ రెడ్డి పార్టి ముక్య నాయకులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ క్రీడాకారులకు అభినందన



విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : గత నెలల్లో వేరువేరు దేశాలలో జరిగిన ఏషియన్ సాఫ్ట్ బాల్ సీనియర్, జూనియర్, ఛాంపియన్షిప్ లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన పలువురు రాష్ట్ర క్రీడాకారులను ఆదివారం కర్నూల్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యాలయంలో లో సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. స్థానిక బిర్లా గేట్ నందు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీరిని అభినందించారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో 17 నుంచి 21వ తేదీలలో పట్టయా, (థాయిలాండ్)లో జరిగిన ఆసియ కప్ ఏషియన్ యూనివర్సిటీస్ ఉమెన్స్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ లో జిల్లా నుంచి కె.కళ్యాణి, గత నెల జూన్ లో 22 నుంచి 24వ తేదీ వరకు కోచి,(జపాన్)లో జరిగిన ఏషియన్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ లో పి.గౌతం రాజు, ఈ నెల ఆగష్టు 29 నుంచి సెప్టెంబర్ 3 వ తేది వరకు జూనియర్ ఏషియన్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్, పింగ్టన్, (చైనా)లో ఆర్ మేఘన జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుంది ఈ సందర్భంగా సోమవారం స్థానిక బిర్లా గేట్ లోని సాఫ్ట్ బాల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ జాకిర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు.గత సంవత్సర కాలం నుంచి జిల్లా నుండి ముగ్గురు అంతర్జాతీయ క్రీడాకారులు వెళ్లడం ఎంతో అభినందనీయమని ఆయన ప్రసంగించారు. చదువు తో పాటు క్రీడలకు ప్రోత్సాహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా లో ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో రాణించి దేశానికి మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ కార్యదర్శి కొమ్మవారి విజయ్ కుమార్,జాయింట్ సెక్రెటరీ ఉమామహేశ్వరి, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కోట్ల కుటుంబాన్ని విమర్శించే అర్హత కొత్తకోట ప్రకాష్ రెడ్డికి లేదు

సమావేశంలో మాట్లాడుతున్న మండల వైయస్సార్ పార్టీ నాయకులు

విశాలాంధ్ర- సి బెళగల్: కోట్ల హర్షవర్ధన్ రెడ్డిని విమర్శించే అర్హత కొత్తకోట ప్రకాష్ రెడ్డికి లేదని సి బెళగల్ వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి మరియు వైఎస్ఆర్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన సి.బెళగల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోట్ల కుటుంబాన్ని విమర్శించే స్థాయి కొత్తకోట ప్రకాష్ రెడ్డికి లేదని వారు అని అనంతరం వారు మాట్లాడుతూ కోట్ల కుటుంబానికి ఎటువంటి మచ్చలేదని అటువంటి కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదని వారు అన్నారు. బ్రాహ్మణ దొడ్డి గ్రామంలోని చెరువు విషయంలో ఆ గ్రామ సర్పంచ్ దస్తగిరి తో పాటుతో పాటు ఆ గ్రామ రైతులు అందరూ కలిసి మా గ్రామంలోని చెరువుకు నీళ్లు విడిపించి చెరువు నిండటంతో మీరు వచ్చి మా గ్రామంలోని చెరువు తూముని ప్రారంభించవలసినదిగా కోరడంతో ఆగ్రామానికి రావడం జరిగిందని దాన్ని రాజకీయం చేయడం కొత్తకోట ప్రకాష్ రెడ్డికి తగువు కాదని వారు అన్నారు. అలాగే ఆయన ఏ పార్టీకి చెందినవారో ఆయనకు అయిన తెలుసా అని వారు అన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యేగా మండల అభివృద్ధి కార్యాలయంలో కూర్చుని మాట్లాడడం ఆయనకు సమంజసంగా ఉందని వారు అన్నారు. కోట్ల కుటుంబం అంటే రాష్ట్రంలోనే ఎటువంటి మచ్చలేని కుటుంబం అనేటువంటి విషయం ఆయనకు తెలియదా అని వారు అన్నారు. అలాగే కొత్తకోట ప్రకాష్ రెడ్డి చరిత్ర గురించి ఈ జిల్లాలో ఎవరికి తెలియదు అని అలాంటి కొత్త కోట ప్రకాష్ రెడ్డి ఎవరు పేరు చెప్పుకొని పదవులు అలంకరించారు ఆయనే చెప్పాలని వారు అన్నారు. కోట్ల కుటుంబంవెంట ఉండి అన్ని పదవులు అలంకరించి కోట్ల కుటుంబాన్ని విమర్శించడం ఆయనకు తగువు కాదని వారు అన్నారు. కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఎక్కడైనా ఎటువంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు అనేటువంటి విషయాలను ఆయన బయటికి తెస్తే బహిరంగంగా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు. కోట్ల కుటుంబం అంటేనే ఈ రాష్ట్రంలో ఒక బ్రాండ్ గా పేరు పొందిందని అలాంటి కుటుంబాన్ని ఆయన విమర్శించడం ఆయన హెూదాకు తగిన విషయం కాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి తో పాటు మాజీ మండల కన్వీనర్ పోలకల్ నరసింహుడు, పులి రాజు, బూరాన్ దొడ్డి శేఖర్ రెడ్డి, ఈర్లదిన్నె నాగేశ్వర్ రెడ్డి, కొండాపురం శంకర్ రెడ్డి, సి.బెళగల్ టీజీ వెంకటేష్,తిమ్మం దొడ్డి మాజీ సర్పంచ్ రఘు, కో ఆప్షన్ నెంబర్ హారున్, సి బెళగల్ బాయికాటి మద్దిలేటి, బ్రాహ్మణ దొడ్డి గ్రామ సర్పంచ దస్తగిరి, సి బెలగల సర్పంచ్ పాండు రంగన్న, యనగండ్ల సర్పంచ్ ఇమ్మానుయేలు, ఈర్లదిన్నె గ్రామం ఎంపీటీసీ మెంబర్, బ్యాతోలి రామచంద్రారెడ్డి, తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.